## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 267 సోమవారం 28-04-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 2 వెల : 5 రూ/.


## సీఎంవోలో మార్పులు

**బదిలీపై వెళ్లనున్న ముగ్గురు అధికారులు**

**వారి స్థానంలో ఎవరన్నదానిపై చర్చలు!**



**హైదరాబాద్, ఏప్రిల్ 27:** ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో)లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రికి కార్యదర్శులుగా, పలు శాఖల బాధ్యతలను పర్యవేక్షిస్తున్న అధికారులు బదిలీపై వెళ్లనున్నారు. ప్రస్తుతం సీఎం ముఖ్య కార్యదర్శిగా వి.శేషాద్రితోపాటు ఐఎఫ్ఎస్ అధికారి జి.చంద్రశేఖర్‌రెడ్డి, ఐఏఎసలు మాణిక్కరాజ్, సంగీత సత్యనారాయణ, వేముల శ్రీనివాసులు, ఐపీఎసలు షానవాజ్ ఖాసీం, బి.అజిత్‌రెడ్డి ఉన్నారు. వీరిలో సంగీత సత్యనారాయణ తాజా బదిలీల్లో వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా వెళ్లారు. సీఎంకు కార్యదర్శిగా, బీసీ, మైనార్టీ సంక్షేమం, ఆర్అండ్‌బీ సహా పలు శాఖల బాధ్యతలు చూస్తున్న ఐపీఎస్ అ?ధికారి షానవాజ్ ఖాసీం కూడా బదిలీపై వెళ్లనున్నట్టు తెలిసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిట్లో ఫెయిల్



**ఆనాడు ఈనాడు ఏనాడూ అయినా తెలంగాణ కు విలన్ కాంగ్రెస్ ...**

**ఏడాదిన్నర లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు ..**

**ఓరుగల్లు ధీరత్వాన్ని ప్రతీక ..**

**రాణి రుద్రమ, సమ్మక్క సారక్కలే స్ఫూర్తి ...**

**భూముల ధరలు ఏడాదిలోనే కుప్పకూలినయ్ ... హైడ్రా తో ఎవరిని బాగుచేసిండ్రు ...**

**ఆపరేషన్ కాగర్ వెంటనే ఆపి ప్రజలను చంపి వేసే చర్యలను వెంటనే మానుకోవాలి**

**బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ వాక్యాలు**

తొవ్వ ,వరంగల్ ,ఏప్రిల్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిట్లో ఫెయిల్ ఆయేందని అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఊరు ఊరుకు మ్యానిఫెస్టో బుక్కులు పంచి , బాండ్ పేపర్లు రాసి ఇచ్చి ప్రజలను వంచించారని బి ఆర్ ఎస్ పాలనలో దేశంలోనే నెంబర్ 1 గా తీర్చి దిద్దికున్న తెలంగాణ ను సర్వనాశనం చేశారని అలవి కానీ హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దె నెక్కి నేడు నడ్డి విరగొట్టారని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్ష కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. ఆదివారం టిఆర్ఎస్ పార్టీ 25 వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భాల్లో 15 లక్షల మంది ప్రజానీకం తో ఎల్కతుర్తి లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభను ఉదేశించి పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు కేసీఆర్ మాట్లాడుతూ జనని జన్మ భూమిశ్చ స్వర్గ దపి గరియాసి అని పుట్టిన భూమి కన్నతల్లి ని ఏనాడూ మరిచిపోవద్దని సూక్తితో మొదలు పెట్టిన ప్రసంగం ఆసాంతం తెలంగాణ కుజరిగిన అన్యాయం వివక్షను వివరించారు , 1969 నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏవిధంగా మోసం చేసిందో తెలిపారు, 2004 లో తెలంగాణ ఇస్తామని 10 ఏండ్ల లో ప్రజల కన్నీళ్లకు ఆత్మ బలిదానాలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అన్నారు . ప్రజల ఉసురు తీసుకుందని పదవుల కోసం పెదవులు మూసుకున్న తెలంగాణ నాయకులూ వున్నారని విమర్శించారు , నాడు అసెంబ్లీ లో తెలంగాణ పదం మాట్లాడితేనే తప్పుగా చూసి అసెంబీలో మానిటరింగ్ నుంచి పదాని తొలగించారని అన్నారు . చంద్రబాబు తెలంగాణ ప్రాంతం పై ఎంత వివక్ష చూపారో తెలుసనీ అన్నారు . తన పోరాటం ప్రజల సహకారం తో ఎన్నో ఏండ్ల కల నిజం చేసుకున్నామని తెలిపారు వచ్చిన తెలంగాణ ను బంగారు తెలంగాణ దిశా గా అడుగులు వేయించడానికి పడిన పాట్లు ప్రజలకు తెలుసు అని , అన్నారు ,2001 లో పార్టీ పెట్టి కొండలక్ష్మణ్ బాపు గారి సహకారం తో కార్యాలయాన్ని ప్రారంభించుకొని నేడు తెలంగాణ కు దిక్ సూచి గా మరమన్నారు . నాటి ఉద్యమ ప్రస్థానం నుంచి బి ఆర్ ఎస్ పది ఏండ్ల పాలన పై పూర్తి స్థాయిలో వివరించారు.

**10 ఏండ్ల పాలనలో కేసీఆర్ అభివృద్ధి పథకాల మంత్రం**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా తాను ప్రజలకు అందించిన పథకాల గూర్చి మాట్లాడారు . రైతు లకు వాన చినుకులు పడే సరికి వారి ఖాతాల్లో రైతు బంధు టంచన్ గా పడేదని ఇది ఎవరుచెప్పలేదని , రైహి భీమా అందించి మరంచించిన రైతుల కుటుంబానికి అండగా నిలిచామని అన్నారు , వలసలతో నిండిన పాలమూరు జిల్లాను పంట రాసులు పొండే విధంగా కోయిల్ సాగర్ , నెట్టపాడు భీమా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని ,10 లక్షల ఎకరాల సాగుకు సన్నదం చేశామన్నారు . ఉమ్మడి వరంగల్ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు తో నీళ్లు ఇచ్చామని లక్షల ఎకరా ల పంటసాగు రైతులు చేశారన్నారు. కేసీఆర్ కిట్లు తో తల్లి బిడ్డ క్షేమం కోసం ఎవరు మాకు చెప్పఁకుండానే మేము చేశామన్నారు .నాడు ఉమ్మడి రాష్ట్రంలో 3 మెడికల్ కళశాలలు ఉంటే నేడు 33 చేసుకున్నామని అన్నారు . జిల్లా కు మెడికల్ కాలేజ్ ఇచ్చింది మేమెకదా అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మల్లి కరువు కమ్ముకుందని అన్నారు. బంగారు తెలంగాణ ను చేసి పార్లమెంట్ సాక్షిగా , కాగ్ , రబీఐ లు ప్రశంసించె విధంగా తెలంగాణ నెంబర్ 1 గా తీసుకువస్తే ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా కాలంలోనే 14 వ స్తానం కు పడేశారని అన్నారు . ఆర్థిక అవసరాల కోసం యూనివర్సిటీ భూములు అమ్మడం ఏంటని ప్రశ్నించారు .. తెలంగాణ కు భాజపా పార్టీ వ్యతిరేకం అని తల్లి ని చంపి బిడ్డను బతికించారని అనడం వారి వివక్షతను చూపిస్తుందన్నారు. ఆపరేషన్ కాగర్ ను వెంటనే ఆపాలి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అణచివేసే ధోరణి లో ఆపరేషన్ కాగర్ ను ప్రారంభించి అమాయక ప్రజలను చంపుతుందని చంపుకుంటూ పోతే ప్రజలు ఎవరు బతకరని ఈ ధోరణి మంచింది కాదని అన్నారు , శాంతి చర్చలకు పిలుపునిచ్చిన మావోయిస్టు పార్టీలతో చర్చలు జరుపాలని దాని కోసం కేంద్రం కి లేఖ రాస్తామన్నారు . కొంతమంది పోలీస్ అధికారులు అత్యుత్సహం చూపిస్తూ సభను అడ్డుకోవాలని చూస్తున్నారని మీరు బాధ్యత యుతంగా పనిచేయాలని ప్రభుత్వాలు వస్తూవుంటాయ్ పోతు ఉంటాయి మీరు మాత్రం ప్రజల పక్షాన ఉండాలన్నారు ,సభ ఏర్పాట్లను చుసిన హనంకొండ మాజీ ఎమ్మెల్యే వినయ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మరో ఎమ్మెల్సీ రవీందర్ రావు సభ అధ్యక్షత వహించిన ఎర్రబెల్లి దయాకర్ రావు లను కేసీఆర్ అభిందనిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రులు ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు మాజీ ఎమ్మెల్యే లు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు 33 జిల్లాల నుచి వచ్చిన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .



## ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ

హైదరాబాద్, ఏప్రిల్ 27



అభివృద్ధిలోనే కాదు.. ప్రజాస్వామ్య పునరుజ్జీవనంలో సైతం ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ అని ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ వేదికగా హెచ్ఐసీసీలో 2 రోజుల పాటు జరిగిన భారత్ సమ్మిట్-2025 ముగిసిన నేపథ్యంలో ఆదివారం 'ఎక్స్'లో స్పందించారు. 'తెలంగాణ వేదికగా వందకు పైగా దేశాలు.. వందల ఆలోచనల సంఘర్షణలు.. లక్ష్యం ఒక్కటే.. ప్రపంచ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయడం. ప్రజల హక్కుల్లో.. సమానత్వాన్ని చాటడం. రాహుల్‌గాంధీ దిశానిర్దేశంలో.. అభివృద్ధిలోనే కాదు.. ప్రజాస్వామ్య పునరుజ్జీవనంలో సైతం.. ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ' అని పోస్టులో పేర్కొన్నారు. భారత్ సమ్మిట్ వీడియోను దానికి ట్యాగ్ చేశారు. కాగా, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి, కమిషన్ సభ్యులు సీఎంను జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్‌పర్సన్‌గా, సభ్యులుగా బాధ్యతలు తీసుకున్న వారికి సీఎంతో పాటు అక్కడే ఉన్న మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.

## పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజలరక్తం మరుగుతోంది

**బాధిత కుటుంబాలకు న్యాయం చేసే పూచీ నాది**

**ఉగ్రవాదులకు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష**

**కశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని చూసి శత్రువులు తట్టుకోలేకపోతున్నారు.. అందుకే ఇంత కుట్ర: మోదీ**

**యుద్ధానికి సిద్ధంగా ఉన్నామంటూ 'ఎక్స్'లో నేవీ పోస్ట్**

**అరేబియా సంద్రంలో నౌకా విధ్వంసక క్షిపణి పరీక్షలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పహల్గాం ఉగ్రదాడి చిత్రాలు చూసి దేశంలోని ప్రతి పౌరుడి రక్తం మరుగుతోందన్న విషయం తనకు అర్థమవుతోందని.. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారికి న్యాయం చేసే పూచీ తనదని.. పర్యాటకులపై దాడికి పాల్పడ్డవారికి, దాడి వెనుక సూత్రధారులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి విచారాన్ని వ్యక్తం చేసిన ప్రధాని.. దేశ ప్రజలందరి హృదయాలనూ ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని చెప్పారు. ఈ దాడిలో తమవారిని కోల్పోయిన బాధితుల ఆవేదనను.. రాష్ట్రాలకు, భాషలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఈ క్రూర దాడిని ముక్తకంఠంతో నిరసిస్తున్నారని వ్యాఖ్యానించారు. "జమ్ముకశ్మీర్‌లో మళ్లీ శాంతియుత వాతావరణం నెలకొంటోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ప్రజాస్వామ్యం బలోపేతమై, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. దేశ శత్రువులు, కశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చట్లేదు. వారి దీన్ని చూసి ఓర్వలేకపోతున్నారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉండే సూత్రధారులు కశ్మీర్ మరోసారి నాశనం కావాలనుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు తెగబడ్డారు." అని ప్రధాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారి పిరికితనానికి ఈ దాడి నిదర్శనమని వ్యాఖ్యానించారు. "ఉగ్రవాదంపై మనం జరుపుతున్న పోరులో.. దేశ ప్రజల ఐకమత్యం, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే మనకున్న అతి పెద్ద బలం, ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఈ ఐక్యతే ఆధారం" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఒక దేశంగా మనందరం బలమైన సంకల్పశక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడి తర్వాత.. దేశప్రజలందరూ ముక్తకంఠంతో మాట్లాడడాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. వివిధ దేశాల నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడారని, లేఖలు రాశారని, సందేశాలు పంపారని.. అందరూ ఈ నీచమైన దాడాని తీవ్రంగా ఖండించారని, బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారని మోదీ వెల్లడించారు.

## సీఎస్‌గా రామకృష్ణారావు

**ఈ ఏడాది ఆగస్టు వరకు పదవీ కాలం..**

**అనుభవం, సీనియారిటీకి పెద్దపీట**



**హైదరాబాద్, ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఆగస్టు వరకు 4 నెలల పాటు ఆయన సీఎస్ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శాంతికుమారికి ఈ నెల 7 నాటికే 60 ఏళ్లు పూర్తయ్యాయి. అఖిల భారత సర్వీసు అధికారుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లు. అయితే రాజ్యాంగబద్ధమైన పదవులు మినహా అఖిల భారత సర్వీసులు, ఇతర ఉద్యోగుల జన్మదినాలు నెల మధ్యలో ఉంటే.. నెలాఖరున రిటైర్ అవుతుంటారు. ఈ క్రమంలో శాంతికుమారి కూడా ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు రామకృష్ణారావు సీఎసగా బాధ్యతలు స్వీకరిస్తారు. శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలో సీఎసగా నియమితులయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎసగా ఆమెనే కొనసాగించారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావు ప్రస్తుతం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 1990 బ్యాచ్‌లో శశాంక్ గోయల్, 1991 బ్యాచ్‌లో రామకృష్ణారావు, జయశ్‌రంజన్, సంజాయ్ జాజు ఉన్నారు. రాష్ట్ర కేడర్‌లో శశాంక్ గోయల్ సీనియర్ అయినప్పటికీ ఆయన్ను మొదటి నుంచీ అప్రాధాన్య పోస్టుల్లోనే కొనసాగిస్తున్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగు

**బాపు కెసిఆర్ తోనే పేద ప్రజలకు న్యాయం - భారత జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోత్ కవిత**

**రజిత సభతో కాంగ్రెస్ కాంగ్రెస్ దిమ్మ తిరగడం ఖాయం**



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 27**

రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థలతోపాటు వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయమని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోతు కవిత అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరుప తలపెట్టిన బిఆర్ఎస్ రజితోత్సవ సభ ను పురస్కరించుకొని సభకు బయలుదేరి వెళుతున్న వాహనాలను జిల్లా నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి కోఆప్షన్ నెంబర్ మహబూబ్ పాషా, నల్లని నవీన్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో నడుస్తున్న ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. బాపు కేసీఆర్ నాయకత్వంలో నాటి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. రైతు కళ్ళల్లో కన్నీళ్లు తప్ప సంతోషం లేదన్నారు. బోనస్ బోగస్ అయిందని, తులం బంగారం మాయమైందని, పెన్షన్ వేరే లేదని ఇలా అనేక సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి లో జరిగే సభతో కాంగ్రెస్ దిమ్మ తిరగడం ఖాయమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బారాస పార్టీకి అధిక స్థానాలు రావడం ఖాయం అన్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి సమీపంలోని రామకృష్ణ క్రాస్ వద్ద నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి తో కలిసి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బారాస నిర్వహిస్తున్న రజితోత్సవ సభను ప్రపంచం చూస్తుందన్నారు. కెసిఆర్ ఈ సభతో పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేయనున్నారు. కాంగ్రెస్ హామీలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు బారసా ఆధ్వర్యంలో ఎండగడతామన్నారు. వేరువేరుగా జరిగే కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, మాజీ సర్పంచులుబానోత్ భీముడు, గుగులోతు బిక్కు నాయక్, కొమ్ము అనిల్ యాదవ్, జయ మాన్సింగ్, రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు నేతలు తదితరులున్నారు.

## ‘ప్రధాని మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ మండల నాయకులు”

**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 27:**

ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నరసింహా రెడ్డి ఇంటి అవసరాలలో ఏర్పాటు చేసిన టీవీలో మన్ కీ బాత్ కార్యక్రమ కన్వీనర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,గాంతి వెంకట్ రెడ్డి, మల్యాల రాములు, కొనకటి రవీందర్, బొల్లోజు వీరన్న, చెలగొల వెంకటేష్, జాటోత్ రమేష్, జూలకంటి తిరుపతి రెడ్డితదితర నాయకులతో కలిసి వీక్షించారు.కార్యక్రమ అనంతరం మండల అధ్యాల్యుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కి బాత్ కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారు. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న కోపాన్ని ప్రస్తావిస్తూ, దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడుతుందని హామీ ఇచ్చారు అని అన్నారు.గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ కె. కస్తూరిరంగన్‌ను, భారతీయ యువత ప్రతిభను, ఆధునిక విద్య, అంతరిక్ష శాస్త్రం, విద్యకు ఆయన చేసిన కృషిని, భారతీయ అంతరిక్ష శాస్త్రం తీసుకువచ్చిన కొత్త పరిశోధనలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి చెట్లను నాటాలని ‘ఏక్ పెడ్ - మా కే నామ్’ ఒక నినాదం ఇచ్చారు అని ఉప్పునూతల రమేష్ తెలిపారు.

## చెప్పుల వ్యాపారి లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు

**అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి - 1 క్వింటా బియ్యం అందజేత**

**నిరుపేదలకు అండగా నిలుస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్**

**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 27**

:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మీనారాయణ(గౌతమి ఫుట్ వేర్) ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే స్పందించి ఆదివారం లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరై లక్ష్మీనారాయణ కుమారుడు సాగర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికీ 1క్వింటా బియ్యాన్ని అందజేసి, వారికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి అన్ని విధాలుగా సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేదలకు అండగా నిలబడి సహాయాన్ని అందజేయడమే కాకుండా వారి సమస్యలను తీర్చడానికి తన వంతుగా అందిస్తున్న సహాయాన్ని అక్కడి ప్రజలు అభినందించారు.ఈ



కార్యక్రమంలో దేవరకొండ సమ్మయ్య,చంద్రగిరి సత్యనారాయణ,బెదరకోట శ్యామ్ ,వంశీకృష్ణ, సుమన్, మడిపెద్ది వెంకటేష్, సుశీల్ వర్మ ,సమత, గౌతవి ం,సౌజన్య,వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల కుటుంబంపై విమర్శలు చేస్తే

**ఊరుకునేదిలేదు ఖబర్దార్ - పుట్ట మధు మీకు పుట్టగతులు లేకుండా చేస్తాం**

**యూత్ కాంగ్రెస్ నాయుకులు సాదుల శ్రీకాంత్ ఎరుకల ప్రవీణ్**



**మంథని ఏప్రిల్ - 27**

మంథని మండలం లోని అడవిసోమనపల్లి మానేరు పై ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులను పరిశీలనకు వెళ్లిన పుట్ట మధు గతంలో కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు నిర్మించి ప్రజలకు అంకితం చేసిన బ్రిడ్జ్ పాతగా మారి రాకపోకలకు ఇబ్బంది అవుతుందని మంత్రి శ్రీధర్ బాబు పట్టించుకోవ డంలేదని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు ఉన్నాం. నీ కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించి నాణ్యత లోపంతో నిర్మించిన ఓడేడు బ్రిడ్జి గాలి వానకు కూలిపోయిన సంగతి మంథని నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునని 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నావు కదా, సోమనపల్లి బ్రిడ్జికి మరమ్మత్తులు చేయాలని కొత్త బ్రిడ్జికి నిధులు తేవాలని నీకు సోయి ఎందుకు రాలేదు పుట్టమధు అన్నారు. ఇక్కడున్నటువంటి ఇసుకను లారీలలో అధిక లోడుతో బ్రిడ్జి పై తరలించడం వల్ల అడవి సోమనపల్లి బ్రిడ్జి శిధిలావస్థకు చేరిందని అన్నారు. గత పది సంవత్సరాలు నీ కుటుంబం మీ సతీమణి నీ అల్లుళ్ళు మంథని నియోజకవర్గంలో రౌడీయిజం, గుండాయిజానికి, వసూళ్లకు పాల్పడుతూ అనేక మంది పైన దాడులు అక్రమ కేసులు పెట్టించిన మీ కుటుంబ సభ్యుల్ని ఏమని సంబోధించాలో నీ విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆ సన్నాసి దద్దమ్మ పుట్ట మధుకు గుర్తు చేస్తున్నాం.

## ఘనంగా శాంతినికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బాల్య స్మృతులను నెమరు వేసుకున్న 2003-04 విద్యార్థులు**



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 27**

మండలంలోని పార్వతమ్మగూడెం స్టేజ్ సమీపంలో ఎం కె ఆర్ గార్డెన్ లో శాంతినికేతన్ హైస్కూల్ కు చెందిన 2003-04 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆత్మీయ అపూర్వ కలయికగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పులకించిపోయారు.ఈ సందర్భంగా పూర్వ పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు మంగి వెంకన్న,అన్నారం లు మాట్లాడుతూ... శాంతినికేతన్ విద్యాలయం ఎంతోమందిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకెళ్లిందని అన్నారు శాంతినికేతన్ లో విద్యనభ్యసించిన విద్యార్థులు సమాజ సేవకులుగా, అనేక రంగాల్లో రాణిస్తున్నారు వారు ఉన్నత స్థితికి రావడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులంతా ఒకే వేదిక పైకి వచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బీరయ్య, కురియావుల కృష్ణయ్య,యాసం రమేష్,మద్దెల శ్రీనివాస్,రాస వెంకట్ రెడ్డి,ఉప్పులయ్య,పద్మ,గౌస్ పాషా,రమేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం

**బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్**



**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 27:**

తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బి ఆర్ఎస్ ప్రభుత్వం మని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జెండా (గులాబీ జెండా) ఎగరవేసి అనంతరం రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవం అంటే పండుగ రోజు అని బిఆర్ఎస్ అంటే తెలంగాణకు ప్రత్యామ్నాయమని ప్రజలంతా కేసిఆర్ వైపే ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ మాట వినేందుకు రాష్ట్ర ప్రజలంతా కూడా భారీగా రజతోత్సవ సభకు ప్రజలు వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**యాదాద్రి జిల్లా రామన్నపేట**



**తొవ్వ. ఏప్రిల్ 27**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ పిలుపు మేరకు పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరానికి పట్టి తలపెట్టిన వరంగల్ సభకు ప్రత్యేక వాహనాలలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి, అంతటి రమేష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్,ఇడం శ్రీనివాస్,బొక్క మాధవరెడ్డి,బద్దుల రమేష్ యాదవ్,మెట్టు మహేందర్ రెడ్డి,జాడ సంతోష్,కూనూరు ముత్తయ్య, పున్న వెంకటేశం,ఎడ్ల కృష్ణారెడ్డి,ఎడ్ల నరేందర్ రెడ్డి,గర్దాస్ విక్రమ్ మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారిఆత్మకు శాంతి కలగాలి

**మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు**

**వీర్నపల్లి ఏప్రిల్ 27**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పిస్తున్నా కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి మండల సేవదళ్ అధ్యక్షులు లక్కం బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం ప్రేమ సోదర భావం కలిగిన దేశమని ఇక్కడ ద్వేషం భయానికి చోటు లేదాని ఎట్టి పరిస్థితిలోనూ ఉగ్రవాదాన్ని సహించమని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా భారతీయు లంతా ఎక్కతాటిపైకి వచ్చి పోరాడలని అన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

తోవ్వ ప్రతినిధి,యాదాద్రి జిల్లా :వలిగొండ: ఏప్రిల్ 27:




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన మే 20 తేదీనజరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కార్మికులను కోరారు.ఆదివారం రోజున వలిగొండ మండల కేంద్ర%శీ%లో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ :- మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు ను స్వదేశీ విదేశీ, కార్పొరేట్ శక్తులకు, దారధతం చేస్తున్నా యి అని అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటుందని, రిజర్వేషన్లు రద్దు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి,4లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయ పబ్బం గడుపుతుందని అన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా నూట నలభై ఐదు కోట్ల ప్రజల ప్రయోజనాలకోసం మే 2%ూ% జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తూర్కపల్లి.సురేందర్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండే నరసింహ, రాములు మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి ఎల్లమ్మ య్యా, మండల

# మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జీవో కాపీలు దగ్ధం

అల్లూరి జిల్లా, పాడేరు తొవ్వ న్యూస్ ఏప్రిల్ 27 :- ఆదివాసి ప్రాంతంలో తక్షణమే స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి అంటూ ఆదివాసులకు త్రివర అన్యాయం చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జీవో కాపీలను పాడేరు ఐటీడీఏ రేకుల కోలనీ పిఎంఆర్సి వద్ద దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: నారా చంద్రబాబు నాయుడు అరకులో ఎన్నికల హామీ తక్షణమే



నిలబెట్టుకోవాలని, ఆదివాసి ప్రాంతంలో 100కు 100% ఉద్యోగాలు ఆదివాసులకే ఇచ్చేలా ఆర్డినెన్స్ తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 30వ తేదీలోగా ఆదివాసులకు స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయకపోతే మే రెండవ తేదీ నుంచి నిర్వాదికంగా బంధ్ చేస్తున్నామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ నాయకులు కూడ రాధాకృష్ణ, వంతాల నాగేశ్వరరావు, భాను, వి ప్రతాప్, జె కుమారస్వామి, సిహెచ్ మహేష్, పి చిరంజీవి, డి మోహన్, పిట్ట నరేష్, ఆర్ ప్రశాంత్ కుమార్, మత్య లింగం ఆదివాసి స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ సలహాదారులు నాయకులు నూకరాజు, సలీం, చిరంజీవి, శంకర్, రంజిత్ కుమార్, శ్యాంసుందర్, బాలకృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన విద్యా కుసుమం అచ్చన సంశ్రీత ను సన్మానించిన తపస్ జిల్లా బృందం



తొవ్వ ,మంచాల ఏప్రిల్ 27:
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ టీచర్, తపస్ మాడుగుల మండల బాధ్యులు అచ్చన విమల వెంకటేష్ పెద్ద కూతురు సంశ్రీత కొత్తపేట లోని నారాయణ కళాశాలలో చదువుతూ ఇటీవలే విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో %వీూజ% గ్రూప్ లో ఉన్నతమైన ప్రతిభతో 465/470 మార్కులతో తెలంగాణ రాష్ట్రంలోనే 4వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచింది. ఈ విద్యా కుసుమం సంశ్రీతను ఈ రోజు మండల కేంద్రంలోని వారి స్వగృహంలో తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థిని సంశ్రీత మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఇష్టంతో చదివి ఐఐటి లేదా సివిల్స్ సాధిస్తానని, సమాజ హితం కోసం, దేశ సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సంశ్రీత గతంలో కూడ పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పున్న రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఉదారి నర్సింహా, జిల్లాలోని వివిధ మండలల భాద్యులు చెన్నా రెడ్డి, చీర నర్సింహా, చీర వెంకటేష్, కాలే కృష్ణ, %ూ%. మహేష్, %దీ%.




తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 27:
ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నరసింహా రెడ్డి ఇంటి అవసరాలలో ఏర్పాటు చేసిన టీవీలో మన్ కీ బాత్ కార్యక్రమ కన్వీనర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,గాంతి వెంకట్ రెడ్డి, మల్యాల రాములు, కొనకటి రవీందర్, బొల్లోజు వీరన్న, చెలగొల వెంకటేష్, జాటోత్ రమేష్, జూలకంటి తిరుపతి రెడ్డితదితర నాయకులతో కలిసి వీక్షించారు.కార్యక్రమ అనంతరం మండల అధ్యాల్యుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కి బాత్ కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారు. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న కోపాన్ని ప్రస్తావిస్తూ, దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడుతుందని హామీ ఇచ్చారు అని అన్నారు.గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ కె. కస్తూరిరంగన్‌ను, భారతీయ యువత ప్రతిభను, ఆధునిక విద్య, అంతరిక్ష శాస్త్రం, విద్యకు ఆయన చేసిన కృషిని, భారతీయ అంతరిక్ష శాస్త్రం తీసుకువచ్చిన కొత్త పరిశోధనలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి చెట్లను నాటాలని 'ఏక్ పెడ్ – మా కే నామ్' ఒక నినాదం ఇచ్చారు అని ఉప్పునూతల రమేష్ తెలిపారు.

## అధిక మార్కులు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థి తరుణ్..

### మట్టిలో మాణిక్యం.. మోడల్ స్కూల్ విద్యార్థికి స్టేట్ ర్యాంక్..

### సెకండ్ ఇయర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థి తరుణ్ కు 991 మార్కులు.

### ్విద్యార్థిని సన్మానించిన ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి

తొవ్వ,కేసముద్రం, ఏప్రిల్ 27: ఇంటర్ సెకండియర్ ఎంపీసీ ఫలితాల్లో కల్వల ఆదర్శ పాఠశాల విద్యార్థి కారిపోతుల తరుణ్ అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు కైవసం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన కారుపోతుల రాజు– రజిత దంపతులకు కుమారుడు తరుణ్, కూతురు ఉష శ్రీ ఉన్నారు. తన తండ్రి గీతా కార్మికుడైన రాజు కల్లుగీయడంతో పాటు తనకున్న రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ తన పిల్లలను చదివిస్తున్నాడు. కాగా ఇటీవల వెలువడిన ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ ఫలితాలలో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించాడు. తరుణ్ మానుకోటలోని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఐదవ తరగతిలో సీటు సాధించి పదవ తరగతి వరకు అక్కడే చదివాడు.పదవ తరగతిలో 9.8 పాయింట్లు సాధించి ఆ తర్వాత ఖమ్మం లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ చదివాడు. తను ఆరోగ్య సమస్యతో



తిరిగి కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్లో చేరి ఇంటర్ సెకండ్ ఇయర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాడు. ఈ మేరకు తాము పడిన కష్టానికి కొడుకు మంచి ఫలితాలను సాధించాడంటూ తల్లిదండ్రులు ఆనందంతో మునిగిపోయారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన తరుణ్ ను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్, అధ్యాపక బృందం గ్రామస్తులు అభినందించారు.

రాబోయే కాలంలో నీకు మంచి భవిష్యత్తు ఉంది.... ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.

రాష్ట్ర ర్యాంక్ సాధించిన విద్యార్థి కారుపోతుల తరుణ్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఘనంగా ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో నీకు మంచి భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని కాబట్టి వారి శ్రమను వృధా చేయవద్దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పరిమి నవీన్ ,చంద్రశేఖర్, వేద ప్రకాష్, శేఖర్, నరేందర్, గండి సాయి ,బాలకృష్ణారెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉంది.
్తల్లిదండ్రులు కె .రాజు – రజిత

మా కుమారుడు తరువును రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో ఇలానే మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించి మాకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి.

## ఐఏఎస్ సాధించడమే లక్ష్యం

్విద్యార్థి కారుపోతుల తరుణ్..

రాబోయే రోజుల్లో మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించి సివిల్స్ కు ప్రిపేర్ అయ్యి ఐఏఎస్ సాధించడమే నా లక్ష్యం.. నాపై నమ్మకంతో తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి చదివిస్తున్నారు.






వారి
కలను

# అక్రమ మట్టి దొంగలపై అధికారుల చర్యలు శూన్యం...?

**-దొంగలను అందలమెక్కించడమే మైనింగ్ అధికారుల లక్ష్యమా...?**

**ఆధారాలతో వార్తలు రాసిన చర్యలు పట్టించుకోని అధికారులతీరు**

తోవ్వ, బయ్యారం ఏప్రిల్ 27



మండలంలో గత ఐదు ఆరు రోజుల నుండి సోలం వారికుంట, ఇతర కుంటలలో, చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తూ వేల క్యూబిక్ మీటర్లను మట్టిని గృహ వినియోగదారులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు, ఇతర అవసరాలకు వినియోగిస్తున్న అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.మట్టి దొంగలపై అధికారులు చర్యలు తీసుకోరా..లేక వీరి కనసన్నలోనే ఈ తతంగం అంతా జరుగుతుందా...అనే సందేహాలు కలుగుతున్నాయి.అనేక నెలలుగా మట్టి దందా జరుగుతున్నా,వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలిస్తూ,లక్షలు గడిస్తున్న, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఘణులకు అధికారుల వద్ద అక్రమ మట్టి తవ్వకం దారులు పైరవీలు మొదలు పెట్టినట్లు మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణా దారులపై,మట్టి దొంగలపై చర్యలు తీసుకొని ప్రజా పరిపాలన పారదర్శకత తో జరుగుతున్నట్లు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.దీనిపై మైనింగ్ శాఖ,మండల తహశీల్దార్ బి.విజయ కు, బిజెపి పార్టీలు,ఇతరులు ఫిర్యాదులు చేసినా.. నేటికీ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణా ఎంత మేరకు జరిగిందో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ మానవ హక్కుల సంఘం డివిజనల్ ఆత్మీయ సమావేశం

## హాజరైన జాతీయ రాష్ట్ర నాయకులు

సాధార స్వాగతం పలికిన ఎన్ హెచ్ ఆర్ సి యాదాద్రి భువనగిరి జనరల్ సెక్రెటరీ కోల మహేష్




తొవ్వ సంస్థాన్ నారాయణ పూర్ ఏప్రిల్ 28:

నల్గొండ జిల్లాలోని ఎన్జీ కాలేజ్ ఆవరణలో జరిగిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డివిజనల్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్ మహిళా చైర్మన్ గుగులోతు కమలాబాయి హాజరయ్యారు వీరికి యాదాద్రి భువనగిరి జనరల్ సెక్రెటరీ కోల మహేష్ స్వాగతం పలికారు అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్థాయిలో హక్కుల ఉల్లంఘన ఎలా జరుగుతుంది అడ్డుకోవడానికి చర్యలు ఎలా తీసుకోవాలనే అనే అంశం పై మాట్లాడారు . ఈరోజు కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది మృతి చెందారు వారికి కొవ్వొత్తులవెలిగించి నివాళి అర్పించి ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమాలో నల్గొండ పట్టణంలో నూతనంగా చేరినటువంటి ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు గుర్తింపు కార్డులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో బుర్ర రమేష్ సార్ స్టేట్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ సి విధివిధానాల గురించి తెలపడం జరిగింది

# బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ



తొవ్వ , సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 28:

సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాయిల్ల పల్లి గ్రామంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు రాష్ట్ర బి ఆర్ ఎస్ ఆదేశాల మేరకు చలో వరంగల్ సభకు కార్యకర్తలు నాయకులూ తరలి వెళ్లే ముందు వావిల్లపల్లి మాజీ సర్పంచ్ జక్కర్తి పాపయ్య అధ్యక్షతన జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళి అర్పించారు ,ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధించడం కోసం పుట్టిన పార్టీ ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత మన కేసీఆర్ దే అని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించి వారి గుండెల్లో గూడు కట్టుకున్న పార్టీ తెలంగాణ అభివృద్ధి కోసం అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పాటు పడే పార్టీ బి ఆర్ ఎస్ అన్నారు . 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా బ్రహ్మ రథం పడుతున్నారన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోటి జంగయ్య గ్రామ శాఖ అధ్యక్షులు వనం స్వామి వార్డు మెంబర్ సభ్యులు దొంతనగోని సత్తయ్య నాయకులు దర్శనం నరసింహ కోల శేఖర్ జింకల యాదయ్య గూని స్వామి జక్కర్తి రవితేజ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది